క్లుప్తంగా

శ్రీరామ నవమి వేదిక వద్ద గుంజ ప్రతిష్ఠాపన



జనగామ: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని పాత బీటు బజారులోని శ్రీరామ నవమి పందిరి వద్ద సోమవారం గుంజ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు శ్రీమాన్ గోవిందచార్యుల మంత్రోచ్చాణల నడుమ ప్రతిష్ఠాపన జరిపించారు. అయిత శ్రీకాంత్, గోవింద్ లోహియా, సోమ హను మంతరావు, బుస్స పాండు, కందుకూరి శ్రీనివాస్, దినేష్ బజాజ్, ద్వారక బజాజ్ పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

చిల్పూరు: కృష్ణాజీగూడెం గ్రామంలో హెల్త్ సెంటర్ కోసం గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మిస్తున్నారని, వెంటనే పనులను నిలిపివేసి హెల్త్ సెంటర్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కలెక్టర్ స్పందించి మంగళవారం పూర్తి స్థాయిలో విచారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రాజేందర్, రమేష్, భీమయ్య, రవి, కుమార్, యాదగిరి, వెంకటయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'క్యాడర్‌ను విస్మరిస్తే రెబల్ అనివార్యం'



దేవరుప్పుల: కాంగ్రెస్ జెండా మోసిన క్యాడర్‌ను విస్మరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెబల్ అనివార్యమని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో అసంతృప్తివాదులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం వ్యయ ప్రయాసాలకోర్చి శ్రమిస్తే వ్యతిరేకులను పార్టీ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న ఝాన్సీరెడ్డి అక్కున చేర్చుకుని నిఖార్సయిన శ్రేణులను విస్మరిస్తున్నారని ఆరోపించారు. తనను సంవత్సర కాలంలో ఎందుకు సస్పెండ్ చేశారో సమాధానం చెప్పకుండా తిరిగి పార్టీలోకి రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవసరమైన చోట అభ్యర్థులను బరిలో నిలుపుతానని స్పష్టం చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయిప్రకాష్, మండల ఉపాధ్యక్షుడు అనిల్, చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్, చారీ, మహేందర్, గొడిశాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరద నీటితో ఇబ్బందులు



జనగామ: వర్షాలకు పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. కాలనీలో వరద నీరు ఒకేచోట రోజుల తరబడి ఉండడంతో దోమలు, క్రిమికీటకాలు పెరుగుతూ దుర్గంధం వెదజల్లుతోంది. వర్షాకాలంలో ఐదేళ్లుగా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు కాలనీవాసులు. మున్సిపల్ అధికారులకు ఈ విషయం చెప్పినా తమ బాధలను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కాలనీ ప్రజలంతా ఏకమై ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని నిడిగొండ రైల్వే బ్రిడ్జి సమీపంలోని క్రాసింగ్ వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడిగొండ జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు 100 నంబర్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతుడికి 55 ఏళ్లు ఉంటాయని, తెల్లని చొక్కా, బెల్లం రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఏదైనా వాహనం ఢీ కొట్టిందా.? మరేదైన కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ సోమవారం తెలిపారు.

రహదారి బురదమయం

- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు



బురదమయంగా ఉన్న ప్రధాన రోడ్డు

జఫర్‌గఢ్: స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి జఫర్‌గఢ్ మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారి బొల్లమత్తడి కల్వర్టు వద్ద రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి తమ్మడపల్లి (ఐ), అల్వార్‌బండాతండా (శంకర్‌తండా) మీదుగా దేవాదులకు సంబంధించిన ప్రధాన కాల్వ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కాల్వ పనులు ప్రధాన రహదారిపై చేపట్టడంతో మధ్యలో కల్వర్టు నిర్మించారు. ఇది నిర్మించి ఏళ్లు గడుస్తున్నా రహదారి నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో చేపట్టలేదు. తాత్కాలికంగా మట్టితో రోడ్డును నిర్మించి వదిలేయడంతో కల్వర్టు వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచి పూర్తిగా బురమయంగా మారుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు గమనించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా మట్టి రోడ్డును బీటీగా మార్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆశ్రమ పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తాం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ పాఠశాలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి శివారులో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల ప్రహరీగోడ గ్యాప్‌లు ఉన్న చోట నిర్మాణాలు చేయాలని, పాఠశాల ఆవరణలో ఉన్న గడ్డి, చెట్ల పొదలను వెంటనే తొలగించాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. పాఠశాల భవనాలను, వాటర్‌ప్లాంట్, కిచెన్ పరిసరాలు, డైనింగ్ హాల్‌లు, కిచెన్‌లో చేస్తున్న వంటలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి క్లాస్‌రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదిలో ఇద్దరు అమ్మాయిలు బలహీనంగా ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వారికి రక్తహీనత ఉన్నట్లుందని, ఆరోగ్యం పట్ల స్పెషల్ కేర్ తీసుకోవాలని వార్డెన్‌ను, ఏఎన్‌ఎంను ఆదేశించారు. అనంతరం ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులతో ఆఫీస్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసే విషయమై ఐటీడీఏ పీఓతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. జూనియర్ కళాశాల నిర్వహణకు అవసరమైన మరమ్మత్తు పనులు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, డీటీడీఓ ప్రేమకళ, డీఈ సెహభాజ్, ప్రిన్సిపాల్ ధరావత్ రాజు, వార్డెన్ శ్రీమతి, ఎంఈఓ కొమురయ్య, నాయకులు, ఏఎన్‌ఎం స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కృత్రిమ మేథ'తో పాపన్న డాక్యుమెంటరీ



డాక్యుమెంటరీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాదగిరి

రఘునాథపల్లి: బహుజన రాజ్యం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనసాగించి, ఆయన ఆశయాలను నెరవేర్చాలని సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ కారుడు పాశం యాదగిరి పిలుపునిచ్చారు. ఖిలాషాపూర్ పాపన్న కోటలో సోమవారం జర్నలిస్ట్ ముద్దం స్వామి కృతిమ మేధ (ఏఐ–టెక్నాలజీ) సహాయంతో నిర్మిస్తున్న పాపన్న డాక్యుమెంటరీ పోస్టర్లను గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈశ్వరప్రసాద్, కొల్లూరు సత్తయ్య, ముప్పిడి శ్రీధర్, గడ్డమీది వెంకన్న, బాల్నె రాజయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనే 'ప్రీ ప్రైమరీ, పీఎంశ్రీ'ని కొనసాగించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి విజేందర్



ధర్నా చేస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు

జనగామ రూరల్: ప్రీ ప్రైమరీ, పీఎంశ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని, పోషన్ ట్రాకర్ యాప్‌లో ఫేస్ క్యాప్చర్ విధానాన్ని రద్దు చేసి అంగన్‌వాడీలకు పనిభారం తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ ఐసీడీఎస్‌ని బలోపేతం చేయాలంటే ప్రీ ప్రైమరీ, పీఎంశ్రీ విద్యను అంగన్‌వాడీ సెంటర్‌లోనే కొనసాగించాలని, విద్యా బోధన బాధ్యతను టీచర్లకు ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, కోశాధికారి అన్న బోయిన రాజు, ఎండీ మైముదా, భైరవుని అంజుమ్, ఎర్రవెల్లి సంతోష, రామ తార, సరిత, మంగమ్మ, మంజుల, జ్యోతి నాగమణి, శోభ, శంకర్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం

జనగామ రూరల్: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కవులు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణ అన్నారు. సోమవారం గానుగుపహాడ్, చీటకోడూర్ వంతెనలు నిర్మించాలని కలెక్టరేట్ వద్ద బ్రిడ్జి సాధన సమితి చేపడుతున్న దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. పాలకుర్తి పోతన సాహిత్య వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, తెలంగాణ రాష్ట్ర గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ కుమార్ గౌడ్, బాల్నె ఉమాపతి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి, గాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలి

బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం సర్వేనంబర్ 390,391లో కొనుగోలు చేసిన భూమి కబ్జా కాకుండా చూడాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామానుజాచారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ కొందరు పేదల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకుని మిగతా భూమిని ఆక్రమించి అమ్ముకుంటున్నారన్నారు. దీనిపై అధికారులు విచారణ జరిపి నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బైరగోని బలరాములు, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, రామగళ్ల అశోక్, ఇంజ ఎల్లయ్య, కనుకాచారి పాల్గొన్నారు.

యూరియా కొరత నివారించాలి



పాలకుర్తి: యూరియా కొరతను నివారించి, రైతులకు సరిపడా సరఫరా చేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఈదునూరి మదార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎల్లరాయని తొర్రూరులోని సహకార సంఘం కార్యాలయంలో ఎరువుల కోసం వచ్చిన రైతులతో మదార్ మాట్లాడారు. వెంటనే రైతుల పంటలకు సరిపోయే యూరియాను తీసుకురావాలని అన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

రఘునాథపల్లి: వినాయక చవితి సందర్భంగా ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గణపతి మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరి దరఖాస్తు చేసుకోవాలన్నారు. డీజేలు పూర్తిగా నిషేధమని ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లింగాలఘణపురం, చిల్పూరు, రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల ప్రజలకు పోలీసుల లింక్ ఏర్పాటు చేశామని, గమనించాలని ఆయన సూచించారు.

కాల్వ మరమ్మతు పనుల పరిశీలన

బచ్చన్నపేట: లక్ష్మాపూర్ శివారులోని గోదావరి డెలివరీ పాయింట్ నుంచి కొడవటూర్ చెరువులోకి నీళ్లు వెళ్లే కాల్వ మరమ్మతు పనులను సోమవారం సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు, కొడవటూర్ మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులు, కుంటలకు గోదావరి జలాలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మిన్నాలపురం కనుకయ్య, కరికె కర్ణాకర్, నారదాసు లింగం, శ్రీహరి ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

బచ్చన్నపేట: రామచంద్రాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన బక్కెర మల్లేశం, చంద్రమౌళి, ఉమాపతి, శివుడులు వారి తండ్రి బుచ్చివీరయ్య జ్ఞాపకార్థం ప్లేట్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరేంద్రచారి, దేవస్థాన చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బక్కెర సిద్దయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆముదాల ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసమస్యలు వెంటనే పరిష్కరించాలి

జఫర్‌గఢ్: భూ భారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తును వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రాజేశ్‌రెడ్డిని కలిసి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. కాట సుధాకర్, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, వేల్పుల పెద్ద రాములు, చిన్న రాములు, ప్రభాకర్, ఎర్ర రవి, వెంకటేశం పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

దేవరుప్పుల: మండలంలోని ధరావత్ తండాలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో గుడుంబా స్థావరాలపై ఎస్సై ఊర సృజన్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ధరావత్ శాంత పొలం వద్ద లభ్యమైన ఐదు లీటర్ల గుడుంబా, 250 లీటర్ల పానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రత్యామ్నాయ సంపాదన కోసం ఆశపడి గుడుంబా తయారీకి సత్వరమే స్వస్తి పలుకాలని, లేనట్టయితే చట్టపరమైన చర్యలు అనివార్యమని హెచ్చరించారు. కానిస్టేబుళ్లు యాకేష్, ప్రవీణ్, హోంగార్డు నరేశ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జఫర్‌గఢ్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం యువరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటికాయల రాజేందర్ కోరారు. అల్వార్‌బండాతండా (శంకర్‌తండా)లో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రడపాక ప్రణయ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేసే అసత్య ప్రచారాలను సోషల్‌మీడియా ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

అనారోగ్యంతో ఉన్న విద్యార్థికి చేయూత

కాజీపేట రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థికి కాజీపేట ఫాతిమానగర్ సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతనిచ్చినట్లు సర్వప్రేమ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వై.భాస్కర్‌రెడ్డి సోమవారం తెలిపారు. జనగామ జిల్లా రఘునాథ్‌పల్లికి చెందిన 9వ తరగతి విద్యార్థి యాకూబ్ గత సంవత్సరం యాక్సిడెంట్ కాగా, సర్జరీ అయింది. ఈక్రమంలో చికిత్స పొందుతున్నా వ్యాధి నయం కావడం లేదు. ఈ మేరకు యాకూబ్‌కు 18 మంది స్నేహితుల సహకారంతో రూ.61,600 అందజేసినట్లు భాస్కర్‌రెడ్డి వివరించారు.

బహుజన వీరుడు సర్వాయి పాపన్న

సాక్షి నెట్‌వర్క్: సామాన్య కుటుంబంలో జన్మించి నైజాం ఆరాచకాలను ఎదిరించి కోటలను నిర్మించి బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు అన్నారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తదితరులు



జనగామ రూరల్: పాపన్న చిత్రపటానికి పూల మాలవేస్తున్న కేజీకేఎస్ నాయకులు



దేవరుప్పల: సీతారాంపురంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో గౌడ సంఘం నాయకులు



రఘునాథపల్లిలో..



బచ్చన్నపేటలో..



లింగాలఘణపురం: నివాళులర్పిస్తున్న నాయకులు



చిల్పూరు: చిన్నపెండ్యాలలో..



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో..



తరిగొప్పులలో..



నర్మెటలో..



కొడకండ్లలో..

గ్యారంటీలు అమలు చేయాలి



జనగామ రూరల్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశలత మాట్లాడారు. ఎండీ షబానా, రమా దేవి, శ్రీలత, నిర్మల, వరలక్ష్మి, మనీ, మమత, పరుష లక్ష్మి పాల్గొన్నారు.

స్థల పరిశీలన



జనగామ: జిల్లా కేంద్రం చంపక్ హిల్స్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్మారక భవనంతో పాటు కురుమల సాంప్రదాయ ఒగ్గు కళా క్షేత్రం నిర్మాణ కోసం సోమవారం రెవెన్యూ అధికారులు, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచె రాములు, తదితరులు స్థల పరిశీలన చేశారు. మహనీయుడి స్మారకార్థం భవనం నిర్మించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, జూకంటి శ్రీశైలం, పెద్ద కురుమ మోటే లింగయ్య, కోపా గౌరవ అధ్యక్షులు కృష్ణ, కోపా కోశాధికారి వైకుంఠం, సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



దుర్గాప్రసాద్

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన ప్యాట దుర్గా ప్రసాద్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు స్థానిక ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.కిష్టయ్య సోమవారం తెలిపారు. ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన 15ఏళ్ల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దుర్గాప్రసాద్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నంలోని గురుకుల విద్యాపీట్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను అందుకు శిక్షణ ఇచ్చిన పీడీ కిష్టయ్యను హెచ్‌ఎం మల్లికార్జున్‌తో పాటు ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్, కమిటీ సభ్యులు అభినందించారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థుల..

జనగామ రూరల్: ఇటీవల ఇంటర్నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.గౌతమ్, కె.షుశాంక్ ఉత్తమ ప్రతిభకనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జె.లచ్చిరాం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కోచ్ జె.ఉపేందర్‌ను పాఠశాల సిబ్బంది అభినందించింది.

మత్తడి పోస్తున్న చెరువులు



మత్తడి పోస్తున్న తాటికొండ వల్లభరాయిని చెరువు



నీర్మాలలో మత్తడి పోస్తున్న ఊర చెరువు

స్టేషన్‌ఘన్‌పూర్/దేవరుప్పుల: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పలు కుంటలు, చెరువులు నిండి మత్తడి పోస్తున్నాయి. మండలంలోని తాటికొండ వల్లభరాయిని చెరువు, శివునిపల్లి, ఇప్పగూడెం, ఛాగల్లులో పలు కుంటలు మత్తడి పోస్తుండగా చెరువులు, కుంటలలో జలకళ కనిపిస్తుంది. కొత్తపల్లి, తాటికొండ వాగులలోకి నీరు రావడంతో పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలలోకి నీరు రావడంతో పలువురు సరదాగా చేపలు పడుతున్నారు. అలాగే దేవరుప్పుల మండలంలోని నీర్మాలలోని చెరువు మత్తడి పోయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యువత సమాజ హితం కోసం పాటుపడాలి



దేవరుప్పల: కేక్ కట్ చేస్తున్న ఝాన్సీరెడ్డి, పక్కనే ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



కొడకండ్ల: ఝాన్సీరెడ్డిని సన్మానిస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ సాయికృష్ణ

- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల/కొడకండ్ల/పాలకుర్తిటౌన్: రాజకీయాలకతీతంగా యువత సమాజ హితం కోసం పాటుపడాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సూచించారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదినం పురస్కరించుకుని పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం రక్తదాన శిబిరాన్ని వారిద్దరు కలిసి ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రశంసపత్రాలు అందించారు. అనంతరం బైక్ ర్యాలీగా ప్రశాంతి విద్యానికేతన్‌లో ఝాన్సీరెడ్డి జన్మదినం సందర్భం కరస్పాండెంటు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తోటకూరి పాండు కృష్ణ విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ చేయగా వారు పంపిణీ చేశారు. మార్కెట్ చైర్ పర్సన్ నల్ల అండాలుశ్రీరామ్, విజయ డెయిరీ జిల్లా చైర్మన్ ధర్మారెడ్డి,, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గులాం రసూల్, దావెర అనిల్, రక్తదాతలు రెడ్డిరాజుల రమేష్, పులిగిల్ల వెంకన్న, జర్నలిస్టు బడుగు శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ, రాజేష్, పాల్గొన్నారు. అలాగే కొడకండ్లలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఝాన్సీరెడ్డి హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ, రాకేశ్‌నాయక్ పాల్గొన్నారు. కాగా, వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్‌చైర్‌పర్సన్ మంజుల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ మాస పూజలు



జనగామ: రామలింగేశ్వరాలయంలో..



బచ్చన్నపేట: సిద్ధేశ్వరాలయంలో అర్చన చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో అర్చకుల వేదమంత్రాల నడుమ అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. శ్రావణమాస చివరి సోమవారం కావడంతో ఆలయాల్లో సందడి నెలకొంది.